సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 26/06/2019**

## నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., బహ్రైచ్, (యు. పి) - జరిమానా విధింపు

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 **(**కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు)**,** సెక్షన్ 47(A)(1)(c), [సెక్షన్ 46(4) తో కలిపి] క్రింద తమకు దఖలుపరచిన అధికారాలతో**,** భారతీయ రిజర్వ్ బ్యాంక్**, నేషనల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు లి., బహ్రైచ్, (యు. పి)** పై**,** రూ**.** 1,00,000 **(**ఒక లక్ష రూపాయిలు**)** నగదు జరిమానా విధించినది. అమలు నివేదిక సమర్పణలో జాప్యం; కె వై సి మార్గదర్శకాలు; బ్యాంకింగ్ నియంత్రణా చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 36(1) క్రింద జారీచేసిన పర్యవేక్షక ఆదేశాలు; పరపతి సమాచార సంస్థలలో సభ్యత్వం; గ్రాస్ ఇంటర్‌బ్యాంక్ మరియు కౌంటర్ పార్టీ ఎక్స్‌పోజర్ లిమిట్స్‌పై ప్రూడెన్షియల్ నిబంధనలకు సంబంధించి, భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్దేశాలు**/**మార్గదర్శకాలు ఉల్లంఘించిన కారణంగా**,** ఈ జరిమానా విధించబడింది.

భారతీయ రిజర్వ్ బ్యాంక్**,** పైన పేర్కొన్న బ్యాంకుకు, షోకాజ్ నోటీస్ జారీ చేసినది. దీనికి బ్యాంక్**,** లిఖితపూర్వక జవాబు ఇచ్చింది. ఈ విషయమై నిజానిజాలు పరిశీలించిన పిమ్మట**,** ఉల్లంఘనలు నిరూపించబడినట్లు**,** అవి నగదు జరిమానా విధించదగినవేననీ**,** రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

**యోగేశ్ దయాల్**
చీఫ్ జనరల్ మానేజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/3046**